ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

మరో ఇద్దరు మంత్రులపై జిన్‌పింగ్ వేటు..
సుశీల్ కుమార్ షిండే రాజకీయాలకు గుడ్‌బై
5లో

epaper.vaartha.com WWW.VAARTHA.COM వరంగల్ : fb.com/vaartha
PUBLISHED FROM WARANGAL, KARIMNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
26-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 266 పేజీలు : 8+16 వెల : 6.50

# 2లో ఎవరెవరు?

## జాబితా ఖరారుకు విస్తృత కసరత్తు

### మరిన్ని వడపోతలు చేస్తున్న కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ

### వామపక్షాలకు 4 సీట్లు వదలి 60 సీట్ల జాబితా సిద్ధం

### టిక్కెట్ల కోసం ఢిల్లీలో కాంగ్రెస్ ఆశావహుల ధర్నా



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్25:** తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల రెండో జాబితా కసరత్తును ముమ్మరం చేసింది. ఈ మేరకు బుధవారం ఢిల్లీలో ఆరు గంటల పాటు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం నిర్వహించింది. కాంగ్రెస్ సీనియర్ నేత కెసి వేణుగోపాల్ ఇంట్లో సమావేశం జరిగింది. అలాగే వామపక్షాలతో పొత్తులపై కమిటీ చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, టి.కాంగ్రెస్ నేతలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భట్టి విక్రమార్క, ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే పాల్గొన్నారు. విదేశీ పర్యటనలో ఉన్న రాహుల్‌గాంధీ ఈ భేటీకి హాజరు కాలేకపోయారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటికే తొలి విడతలో 55 మంది అభ్యర్థులను కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. పొత్తులో భాగంగా నాలుగు సీట్లను వామపక్షాలకు కేటాయించిన కాంగ్రెస్ మరో 50 లేదా 60 సీట్లలో అభ్యర్థులను ఖరారు చేయనుంది. చేరికలను దృష్టిలో పెట్టుకుని జాబితాల్లో సర్దుబాట్లు చేస్తున్నట్లు సమాచారం. గురువారం కూడా కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం కానుంది. ఎన్నికల కమిటీ అందించిన జాబితాపై పార్టీ స్క్రీనింగ్ కమిటీ తుది కసరత్తు చేసిన అనంతరం జాబితాను ఖరారు చేయనున్నారు. ఇదిలా ఉండగా 16 స్థానాల్లో ఇద్దరు లేదా ముగ్గురు అభ్యర్థిత్వాలను కోరడంతో కసరత్తుకు ఇంకా సమయం పడుతోందని తెలుస్తోంది. ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయం ముందు ఇల్లందు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు ధర్నాకు దిగారు. కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గంలో నుంచి 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో కష్టపడి జండా మోసిన నాయకులకి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని నినాదాలు చేశారు. నిన్న కాక మొన్న పార్టీలోకి వచ్చిన కోరం కనకయ్యను టికెట్ కేటాయించవద్దు... సేవ్ కాంగ్రెస్... సేవ్ ఇల్లందు... పారాచూట్కు హటావో... ఇల్లందుకు బచావో.. అనే నినాదాలతో ఏఐసిసి కార్యాలయం ముందు ఎమ్మెల్యే అభ్యర్థులుఅందరూ కూడా ధర్నాకు దిగారు. ఈ కార్యక్రమంలో భూక్యా దళ్‌సింగ్ నాయక్,చీమల వెంకటేశ్వర్లు,కామేపల్లి జెడ్పీటీసీ వెంకట ప్రవీణ్, నాగేంద నాయక్, విజయలక్ష్మీ,శంకర్ నాయక్,లక్ష్మణ్ నాయక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

టిక్కెట్ల కసరత్తు ముగిసి 2వ జాబితా ఖరారు తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ అగ్రనేతలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈనెల 30,31 తేదీల్లో ప్రియాంక గాంధీ రాష్ట్రంలో పర్యటించి కాంగ్రెస్ తరఫున ప్రచారం చేయనున్నారు. ఆమె తర్వాత. రాహుల్‌గాంధీ రెండో విడత బస్సు యాత్రలో పాల్గొంటారు. ఈనెల 26,27 తేదీలలో ఆరు గ్యారంటీలపై మాణిక్‌రావు ఠాక్రే, రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డిచ,ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఇతర సీనియర్ నేతలు పర్యటిస్తారు. ఈ రెండు తేదీల్లో రోజుకు రెండు నియోజకవర్గాలు చొప్పున నాలుగు నియోజకవర్గాల్లో ఇంటింటికి వెళ్లి, ఆరు గ్యారంటీలను వివరిస్తారు. కాంగ్రెస్ పార్టీ రెండో విడత బస్సు యాత్ర కూడా ఈనెల 28 నుంచి 30 వరకు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. దాదాపు 7లేదా 8 పార్లమెంట్ నియోజకవర్గాల్లో బస్సు యాత్ర జరిగే అవకాశం ఉంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 80 సీట్లు గెలుస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. గురువారం రెండో జాబితా ≫2

## పోల్ పోరు

# అమిత్‌షాతో పవన్ భేటీ

### బిజెపి, జనసేన పొత్తుపై చర్చలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్25:** తెలంగాణలో బిజెపి, జనసేన పొత్తులపై తీవ్ర కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు సీట్ల సర్దుబాటుపై కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చర్చించారు. బుధవారం సాయంత్రం ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాసానికి జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ వెళ్లారు. వీరితో పాటు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా. కె.లక్ష్మణ్‌తో పాటు జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహన్ ≫2

# నర్సాపూర్ బిఆర్‌ఎస్ అభ్యర్థిగా సునీతా లక్ష్మారెడ్డి

### బిఫాం అందించిన ముఖ్యమంత్రి కెసిఆర్



సునీతకు బిఫాం అందజేసిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్ 25:** మెదక్ జిల్లా నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీతా లక్ష్మారెడ్డిని ఆ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. ఈమేరకు బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి సిఎంకెసిఆర్.. ఆమెకు బీఫామ్ అందజేశారు. ప్రస్తుతం నర్సాపూర్ ఎమ్మెల్యేగా కొనసాగుతోన్న మదన్‌రెడ్డికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ≫2

## రేపు రానున్న అమిత్‌షా

**హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రానికి మరోసారి రానున్నా రు. ఈనెల 27వ తేదిన శుక్రవారం రాష్ట్రానికి వస్తున్నారు. బిజెపి ఆధ్వర్యంలో సూర్యాపేటలో మధ్యాహ్నం 2 గంటలకు జరిగే జనగర్జన బహిరంగ సభలో పాల్గొం టున్నారు. కేంద్ర మంత్రి అమిత్ షాతో పాటు రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిష న్‌రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొం టున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు.

# పార్టీ మారను

### వివేక్ వెంకటస్వామి

### పెద్దపల్లి లోక్‌సభకు పోటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్25:** మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో పాటు మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి కూడా బిజెపిని వీడుతారనే ప్రచారం గత కొన్ని రోజులుగా సాగుతోంది. రాజగోపాల్‌రెడ్డి రాజీనామా నేపథ్యంలో వివేక్ రాజీనామాపై కూడా జోరుగా చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో ఆయన తన రాజీనామా ప్రచారంపై స్పందించారు. తాను పార్టీ మారుతానంటూ చాలా రోజులుగా ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ అదంతా వట్టి ప్రచారమే అన్నారు. తాను రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పెద్దపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని చెప్పారు. ≫2



బుధవారం మీడియాతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మద్దతుదారులు

# బిజెపికి రాజగోపాల్ రాజీనామా

### రాహుల్ సమక్షంలో రెండు రోజుల్లో కాంగ్రెస్‌లోకి

### కెసిఆర్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

### తెలంగాణలో దుర్మార్గ పాలన అంతమే లక్ష్యం: రాజగోపాల్

**నల్లగొండ ప్రభాతవార్త ప్రతినిధి:** కెసిఆర్ కుటుంబ దుర్మార్గపు పాలన నుంచి తెలంగాణను విముక్తి చేయాలనే నా ఆశయం అని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మరియు స్క్రీనింగ్ కమిటి చైర్మన్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపి పార్టీకి రాజీనామా చేసిన సందర్భంగా పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష కుటుంబ పాలన నుండి విముక్తి మరో ఐదు వారాల్లో నెరవేరుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉంది. ప్రజలు మార్పును కోరుకుంటున్నట్లు స్పష్టం అవుతుందని తెలిపారు. ఏడాదిన్నర క్రితం తెలంగాణలో అధికార బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదిగిన బిజెపి, ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో కొంత డీలా పడిందన్నారు. తెలంగాణ ప్రజలు అధికార బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీ కావాలని భావిస్తున్నారన్నారు. అందుకే నేను కూడా తెలంగాణ ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. తెలంగాణలో అవినీతి అరాచక నియంతృత్వ కుటుంబ పాలనకు చరమగీతం పాడే శక్తి భారతీయ జనతా పార్టీకి ఉందని భావించి 15 నెలల క్రితం మునుగోడు ఎమ్మెల్యే పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరిన విషయం అందరికీ తెలిసిందే. గత ఏడాది అక్టోబర్ నెలాఖరున మునుగోడు అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలలో ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డాఆశీస్సులతో బిజెపి అభ్యర్థిగా పోటీచేసి అధికార బిఆర్ఎస్ ఓడించినంత ≫2

# అది ఫెయిల్యూర్ ప్రాజెక్టు

### కాళేశ్వరంపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగాలి

### కెసిఆర్ తప్పను తెలుసుకొని రాజీనామా చేయాలి

### కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



బుధవారం మీడియాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టుపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరగాలని, సిఎం కెసిఆర్ చేసింది తప్పని తెలుసుకుని సిఎం కెసిఆర్ రాజీనామా చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారంన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో ఆర్భాటంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడం చాలా తీవ్రమైన అంశం అన్నారు. ఈ ప్రాజెక్టు నాణ్యత విషయంలో అనుమానాలు పెరుగుతున్నాయన్నారు. కెసిఆర్ సూపర్ ఇంజనీర్ అవతారం ఎత్తి ప్రపంచంలో ఇటువంటి ప్రాజెక్టు ఎక్కడా లేదని గొప్పలు చెప్పుకున్నారన్నారు. ఇదేనా మీ సూపర్ ప్రాజెక్టు నాణ్యతా అంటూ ప్రశ్నించారు. మేడిగడ్డ లోపాలతో ప్రాజెక్టుపైనే ఎన్నో అనుమానాలు మొదలయ్యాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటుంబానికి ఏటిఎంగా మారిందన్నారు. కాళేశ్వరం ఫెల్యులర్ ప్రాజెక్టుగా మారిందన్నారు. వేలకోట్ల అప్పులు తీసుకొచ్చి నిర్మించిన ప్రాజెక్టు ఇలా నిరుపయోగంగా మారిందన్నారు. వేల కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అయింది. ఇది తీవ్రమైన నేరంగా పరిగణించాలన్నారు. పిల్లర్ల కుంగిపోతే జనం చూసి అధికారులకు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి శాసనసభలో పవన్‌పాయింట్ ప్రజెంటేషన్ కెసిఆర్ ఇచ్చారు. ప్రాజెక్టు అనుకున్న లక్ష్యాలను చేరుకోలేదన్నారు. నాలుగేళ్లలో 154 టిఎంసిల నీళ్ల మాత్రమే లిఫ్ట్ చేశారు. ప్రాజెక్టులను టూరిజం సెంటర్లుగా చూపెట్టారు. తప్ప ఇరిగేషన్‌కు ఎక్కడా వాడుకోలేదన్నారు. రైతులకు ఈ ప్రాజెక్టు వల్ల జరిగిన ప్రయోజనం శూన్యం అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 18లక్షల ఎకరాల సాగు తమ లక్ష్యం అన్నారు. ప్రజలను మోసం చేయడానికి ఈ ప్రాజెక్టును ఉపయోగించారు. అప్పులతో పనికిరాని చెత్త ప్రాజెక్టును కట్టించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఓ హిస్టారికల్ బ్లండర్ ≫2

# ఎరువుల సబ్సిడీకి రూ.22,303 కోట్లు

### కేంద్ర కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 25:** ప్రధాని మోడీ అధ్యక్షతన నేడు కేంద్ర మంత్రివర్గం ఢిల్లీలో సమావేశమైంది. ఈ సమావేశంలో రైతులకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో రబీ సీజన్‌లో రైతులకు చేకూర్చాల్సిన లబ్ధిపై మంత్రులు చర్చించారు. అనంతరం కేబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రకటించారు. ఇందులో రైతులకు ఏకంగా రూ. 22,303 కోట్ల మేర ప్రయోజనం కల్పించే నిర్ణయం కూడా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ధరలు అధికంగా ఉన్నప్పటికీ రైతులు సరసమైన ధరలకు నేల పోషకాలను పొందేలా చేయడం కోసం ప్రస్తుత రబీ సీజన్‌లో పి అండ్ కె ఎరువులపై రూ. 22,303 కోట్ల సబ్సిడీ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ అంగీకారం తెలిపింది. ఇవాళ జరిగిన కేబినెట్ భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రబీ పంట సీజన్‌లో నత్రజని, భాస్వరం, పొటాష్, సల్ఫర్ వంటి వివిధ పోషకాల కోసం పోషక ఆధారిత సబ్సిడీ రేట్లను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంతో డి అమ్మోనియం ఫాస్పేట్ పాత ధర రూ. 1,350 చొప్పున విక్రయించబడుతుందని, మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ ధర తగ్గుతుందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. ≫2



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన అలయ్ బలయ్‌లో మాట్లాడుతున్న జావ్డేకర్. చిత్రంలో దత్తాత్రేయ, విజయలక్ష్మి తదితరులు

# అలయ్ బలయ్ అంటేనే తెలంగాణ సంస్కృతి

### -బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్ (గోషామహాల్), అక్టోబర్ 25 ప్రభాతవార్త:** తెలంగాణలో అలయ్, బలయ్ గొప్ప అద్భుతమైన సంస్కృతి సంప్రదాయమని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. దత్తన్న కుమార్తె విజయ్‌లక్ష్మి, నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన అలయ్,బలయ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 19 సంవత్సరాలుగా హర్యానా గవర్నర్ దత్తాత్రేయ విజయ దశమి మరుసటి రోజు నిర్వహించే అలయ్,బలయ్ కార్యక్రమానికి రావడం పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రేమ, సౌభ్రా తృత్వాన్ని పంచే అద్భుతమైన గొప్ప కార్యక్రమన్నారు. ఈ ≫2

# ఆ భూములు రామునివే..

### ఎపిలోని అల్లూరి జిల్లాలో 886 ఎకరాల భూమి భద్రాచలం ఆలయానిదే

### అక్రమంగా పంటలు వేస్తున్న ఎపి రైతులు

### ఆ భూములు అప్పగించాలని ఎపి సర్కార్‌కు దేవాలయ అధికారుల వినతి



**హైదరాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ భూముల వివాదం మళ్లీ రాజుకుంటోంది. ఈ వివాదం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చుకు కారణమవుతోంది. ఈ భూములు దేవస్థానానికే చెందుతాయని ఆలయ అధికారులు స్పష్టం చేస్తుండగా, ఎప్పటి నుంచో తమ ఆధీనంలోనే ఉన్నందున వాటిపై అధికారం తమకే చెందుతుందని ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా పురుషోత్తమపట్నం గ్రామస్తులు పేర్కొంటున్నారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తమపట్నం గ్రామ పరిధిలోని సర్వే నం.1 నుంచి 101 వరకు 886 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి రామాలయానికి కేవలం 3 కి.మీ.ల పరిధిలో ఉండటంతో దేవాదాయ శాఖ అధికారులు వంద ఎకరాల్లో గోశాలల నిర్మాణం చేపట్టారు. గోశాలలు నిర్మిస్తున్న ప్రాంతంలో దాదాపు 20 ఎకరాల భూమి ఆక్రమణలకు గురైందంటూ ఇటీవల భద్రాచలం రామాలయం ఈవో రమాదేవి ఆధ్వర్యంలో కొందరు అర్చకులు, ఉద్యోగులు వెళ్లి ఆ భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారు. దీంతో భూమిలో సాగులో ఉన్న యూకలిప్టస్ మొక్కలను తొలగించేందుకు ప్రయత్నించిన ఈవో, ఆలయ సిబ్బందిని పురుషోత్తమపట్నం గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ఘర్షణలో భద్రాచలం దేవాలయ సిబ్బంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ వివాదం ఇలా కొనసాగుతుండగానే ఇదే గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు దేవాలయానికి చెందిన భూములలో ఏకంగా ఇంటి నిర్మాణ పనులను చేపట్టారు. ఈ భూములు భద్రాచలం దేవస్థానానికి చెందుతాయనీ, వీటిలో ఎలాంటి ≫2



బుధవారం మహాదేవ్‌పూర్‌లో పొన్నంను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

# 'మేడిగడ్డ' చూడకుండా పోలీసులు బ్రేకులు

### ఐదుగురిని అదుపులోకి తీసుకొని మేడిగడ్డకు తీసుకెళ్లిన పోలీసులు

**హుస్నాబాద్,అక్టోబరు25,ప్రభాతవార్త:** హుస్నాబాద్ ప్రాంత మెట్టప్రాంత రైతాంగం,మేధావులు,మీడియా ప్రతినిధులను కుంగిపోయిన మేడిగడ్డ వంతెనను సందర్శించేందుకుమాజీ పార్లమెంట్‌సభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్ నేతృత్వంలో తీసుకువెళ్ళిన కాంగ్రెస్ పార్టీకి మహాదేవ్‌పూర్‌లో పోలీసులు బ్రేకులు వేసారు. కొంతసేపు వాగ్వివాదం అనంతరం కొద్దిమందిని మాత్రమే అనుమతినిస్తూ పోలీసులు తమ వాహనాల్లోనే తీసుకువెళ్ళి దూరం నుండి చూపించి తిప్పి పంపించారు.ఈ విషయంపై పొన్నం ప్రభాకర్‌గౌడ్ స్పందిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇక ఈప్రాంతాన్ని ఎపుడు కోనసీమగా మారుస్తారు అంటూ వ్యంగ్యంగా విమర్శించారు.గోదావరి జలాలను మెట్ట ≫2

